


## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు 03 రోజుల జైలు శిక్ష

గోదావరిఖని,నవంబర్ 3,(ఆకాంక్ష) : రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 15 మందిని,సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు సోమవారం హాజరుపరుచగా 13 గురికి 27,000/- రూపాయల జరిమానా విధించారు. ఇద్దరు వ్యక్తులకు రెండవసారి పట్టుబడగా 03 రోజుల జైలు శిక్ష విధించారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.


## 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాళీ సీట్ల భర్తీ కు దరఖాస్తు చేసుకోవాలి

### - ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్), కేజీబీవి లలో ఖాళీ సీట్లు
### - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



పెద్దపల్లిటౌన్, నవంబర్-03(ఆకాంక్ష) : జిల్లాలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో (మోడల్ స్కూల్) 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాళీ సీట్ల భర్తీ కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో (మోడల్ స్కూల్) 6 నుంచి 12వ తరగతి వరకు చాలా సీట్లు 10% వరకు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి అర్హత గల విద్యార్థులు సీట్ల కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓదెల మండలంలో యువకుడు పురుగుల మందు సేవించి మృతి



ఓదెల,నవంబర్ 3 (ఆకాంక్ష): కడుపు నొప్పి భరించలేక ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెద్దపల్లి జిల్లా ఓదెల మండల ఎ రి ది, లో చోటుచేసుకుంది. స్థానిక సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సీతంపేట గ్రామానికి చెందిన పిట్టల మహేష్ (23) లు ప్రస్తుతం ఓదెల మండలంలోని మడక గ్రామంలో నివాసం ఉంటూ తన తండ్రితో పాటు వ్యవసాయం, కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజువారీ శారీరక శ్రమ కారణంగా అప్పుడప్పుడు కడుపు నొప్పి బాధ పడుతూ ఉండేవాడు. ఇటీవలి రోజులుగా ఆ నొప్పి మరింతగా పెరగడంతో తీవ్ర ఆవేదనకు గురైనట్లు కుటుంబసభ్యులు తెలిపారు.ఆవేదనతో ఆదివారం రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మహేష్ పురుగుల మందు తాగాడు. కొద్ది సేపటికే అస్వస్థతకు గురవడంతో కుటుంబ సభ్యులు గమనించి తక్షణమే సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతుండగానే డాక్టర్లు మహేష్ మృతిని నిర్ధారించారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి పిట్టల వెంకటేష్ ఫిర్యాదు మేరకు పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. యువకుడి ఆకస్మిక మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో బీఆర్ఎస్‌కు మద్దతు

### - జూబ్లీహిల్స్‌లో సునీత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం




పాపన్నపేట. నవంబర్ 3(ఆకాంక్ష) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అభ్యర్థి సునీతని విజేతగా నిలిపేందుకు మెదక్ జిల్లా పాపన్నపేట మండలానికి చెందిన పార్టీ నాయకులు ఊరేగింపులా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుస్తూ, బీఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఎగురవేస్తున్నారు.మండల నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాసంగి పంట బోనస్ ఇప్పటికీ రైతుల చేతికి చేరలేదని, గృహిణులకు ఇవ్వాల్సిన రూ.2,000 సాయం, రేషన్ కార్డు సబ్సిడీలు కూడా నెరవేరలేదని పేర్కొన్నారు.ప్రజల కష్టాలను మరిచి మాటల మాయాజాలంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గుణపాఠం చెప్పాలి. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్లింది. ప్రతి గ్రామంలో రోడ్లు, భవనాలు, సాగునీటి సదుపాయాలు ఏర్పడినాయి. ఆ అభివృద్ధిని కొనసాగించేది సునీతనే మండల నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రచార బృందంలో మండల సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గణపురం శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు స్థానిక నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాల వారీగా ర్యాలీలు, బహిరంగ ప్రసంగాలతో బీఆర్ఎస్‌కు మద్దతు వాతావరణం నెలకొంటోంది.మండల వ్యాప్తంగా రోజురోజుకీ బీఆర్ఎస్ తరపున ప్రజల్లో ఉత్సాహం పెరుగుతుండగా, సునీత గారిని భారీ మెజార్టీతో గెలిపించాలనే నినాదాలు ప్రతీ వీధిలో మార్మోగుతున్నాయి.

## మీసేవ నిర్వాహకులకు తహసీల్దార్ హెచ్చరిక

### - అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు



ఓదెల.నవంబర్ 3 (ఆకాంక్ష): మీసేవ కేంద్రాలు ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అందిస్తున్న సేవల కేంద్రాలుగా ఉండాలని, లాభాపేక్షతో కాకుండా ప్రజలకు న్యాయమైన చార్జీలతో సేవలు అందించాలని ఓదెల తహసీల్దార్ ధీరజ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం ఓదెల తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని అన్ని మీసేవ నిర్వాహకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తహసీల్దార్ ధీరజ్ కుమార్ తెలిపారు.ప్రభుత్వం నిర్ణయించిన చార్జీల కంటే అధికంగా వసూలు చేసే నిర్వాహకులపై ఎట్టి పరిస్థితుల్లోనూ చర్యలు తప్పవు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే పారదర్శకతతో సేవలందించడం మీసేవ నిర్వాహకుల ప్రాధాన్య కర్తవ్యం కావాలని అన్నారు.ప్రతి మీసేవ కేంద్రంలో ప్రభుత్వం నిర్దేశించిన చార్జీల పట్టికను స్పష్టంగా ప్రదర్శించాలని, వినియోగదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని ఆయన సూచించారు. "ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే తహసీల్దార్ కార్యాలయానికి తెలియజేయాలి. లోపాలు, ఫిర్యాదులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని తహసీల్దార్ హెచ్చరించారు.ఈ సమావేశంలో మండలంలోని మీసేవ నిర్వాహకులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రూపొందించిన విధానాలకు అనుగుణంగా సేవలు అందించాలని తహసీల్దార్ ధీరజ్ కుమార్ మరోమారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మీసేవ నిర్వాహకులు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం జేఏసీ వినతిపత్రం సమర్పణ




ఓదెల.నవంబర్ 3 (ఆకాంక్ష) : బీసీ సమాజానికి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ నాయకులు సోమవారం ఓదెల మండల కేంద్రంలో వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా జేఏసీ కన్వీనర్ జాగిర్ అంజి గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కదిరే ధీరాజ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ జాగిర్ అంజి గౌడ్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేపట్టి, 9వ షెడ్యూల్‌లో ఆ బిల్లును చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు.జాగిర్ అంజి గౌడ్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం సాధనలో భాగంగా బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం కాలం తాత్కాలిక అవసరం కాదని, ఇది సమాజ సమతుల్య అభివృద్ధికి పునాది అవుతుందని పేర్కొన్నారు. బీసీలు ఆర్థిక, విద్యా, రాజకీయ రంగాల్లో ఇంకా వెనుకబడి ఉన్న నేపథ్యంలో రిజర్వేషన్ శాతం పెంపు అత్యవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ శేఖర్ బాబు, డీఎస్పీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మాతంగి రేవంత్, కాల్వ శ్రీరాంపూర్ మండల బీసీ, ఎస్సీ, ఎస్టీ కన్వీనర్ జక్కె విష్ణువర్ధన్ గౌడ్, శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.బీసీల హక్కుల సాధన కోసం భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాన్ని కొనసాగిస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

## అతివేగంగా దిచక్ర వాహనాన్ని డీ కొట్టిన కారు

### - పరిస్థితి విషమం... ప్రభుత్వ అస్పత్రికి తరలింపు

గోదావరిఖని. నవంబర్ 03(ఆకాంక్ష) : గోదావరిఖని జీఎం కాలనీ మూల మలుపు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ దిచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా మారింది. వివరాల్లోకి వెళ్తే... మంచిర్యాల జిల్లాకు చెందిన రౌతు రాజయ్య గోదావరిఖని నుండి మంచిర్యాల వైపు వెళ్తుండగా జీఎం ఆఫీస్ మూల మలుపు వద్ద అతివేగంగా ఓ కారు వెనుక వైపు నుండి దిచక్ర వాహనాన్ని డీ కొట్టి వెళ్ళిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

## వెంకటేశ్వర చిల్డ్రన్ హాస్పిటల్ ను తనిఖీ

పెద్దపల్లిటౌన్. నవంబర్ 03(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి .వాణిశ్రీ పెద్దపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్ హాస్పిటల్ ను తనిఖీ చేశారు. ఈ ఆసుపత్రి రిజిస్ట్రేషన్ రీన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భంగా, హాస్పిటల్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డులు, టారిఫ్ లిస్ట్ ప్రదర్శన, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ, రిజిస్ట్రేషన్ గడువు ముగిసే మూడు నెలల ముందుగానే ఆసుపత్రులు రీన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన తరువాత అప్లై చేసిన పక్షంలో తగిన జరిమానాలు విధించబడతాయని తెలిపారు. అదేవిధంగా అనుమతి లేకుండా ఎటువంటి ఆసుపత్రులు లేదా క్లినిక్స్‌ను నడపవద్దని, అటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో డిప్యూటి మాస్ మీడియా అధికారి శివంగారి వెంకటేశ్వర్లు, ఎం .పి.ఎచ్. ఈ. ఓ., టీట్ల రాజేశం పాల్గొన్నారు.

## ఓదెల మండలం మడక గ్రామంలో దారుణ ఘటన

### - బహిర్భూమికి వెళ్లిన వృద్ధుడు చెరువులో మృతి...



ఓదెల,నవంబర్ 3 (ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. బహిర్భూమికి వెళ్లిన 72 ఏళ్ల వృద్ధుడు చెరువులో పడి మృత్యువాతపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే మడక గ్రామానికి చెందిన ఆవుల పెద్ద రాజయ్య (72) మున్నూరుకాపు అనే వృద్ధుడు సోమవారం ఉదయం గ్రామ చెరువు కట్ట వద్ద బహిర్భూమికి వెళ్లి, అనంతరం చేతులు కడుక్కోవడానికి చెరువులోకి దిగాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు జారి పడడంతో నీటిలో మునిగి ఊపిరి ఆడక మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.మృతుడు కుటుంబసభ్యులు గమనించేలోపే ఆయన శరీరం నీటిలో మునిగి పోయినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న ఓదెల పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు ఆవుల కొమురయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ ధీరాజ్ కుమార్ తెలిపారు.గ్రామంలో ఆవుల పెద్ద రాజయ్య మరణ వార్తతో విషాదచాయ నెలకొంది. స్థానికులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి... అదనపు కలెక్టర్ డి.వేణు

### - ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి, నవంబర్ 03(ఆకాంక్ష) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన గుండ. రమేష్ తను కల్లు గీత కార్మికుడనని ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం కలిగిందని తనకు పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎక్సైజ్ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బి. రవికుమార్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామానికి చెందిన ఎం. సమ్మక్క ఒంటరి మహిళ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా డి ఆర్ డి ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన డి. శంకరయ్య హనుమాన్ దేవాలయం దగ్గర రెండు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది చేస్తున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా ఎక్సైజ్ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ కోసం ములుగు జిల్లా,తాడ్వాయి మండల రెవెన్యూ అధికారికి సమర్పించిన లేఖ




ములుగు జిల్లా/ తాడ్వాయి, నవంబర్ 3 (ఆకాంక్ష న్యూస్): 42% బీసీ రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు జస్టిస్ ఈశ్వరయ్య, చిరంజీవులు రిటైర్డ్ గారు, బీసీ ఎస్సీ ఎస్టీ- రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్,బాలరాజు గౌడ్ గార్ల పిలుపుమేరకు ములుగు జిల్లాలోని సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండల తహసీల్దార్ గారికి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఎమ్ ఆర్ వో లకు42 శాతం బీసీ రిజర్వేషన్ల ను విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేయుటకు బిల్లును 9%ష్ట్ర% షెడ్యూల్లో వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో చేర్చాలని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విజ్ఞాపన పత్రాన్ని 42% బిసి రిజర్వేషన్ల సాధన సమితి, బీసీ ఎస్సీ ఎస్టీ-%జీూజ%, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం మరియు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ - జిల్లా కన్వీనర్ గొర్రెపాటి తరుణ్ వాజేడు మండల అధ్యక్షుడు ఇల్లందుల చిరంజీవి ఏటూరు నాగారం మండల అధ్యక్షుడు నెగరకంటి రాజశేఖర్ జగన్ సాయి , రాష్ట్ర నాయకులు మల్యాల మనోహర్ పాల్గొన్నారు.




## ఎలక్ట్రికల్ షాపును ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్

వరంగల్ / పర్వతగిరి, నవంబర్ 3(ఆకాంక్ష న్యూస్): మండల కేంద్రంలోని మానస ఎలక్ట్రికల్ షాప్ ను పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ బూర రాజగోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాని గణేష్, మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, చింతకుంట్ల మల్లికార్జున్, రంగు కుమార్ ఫర్టిలైజర్, పుల్లూరి సారయ్య, తోపుచర్ల హరీష్, యాకంబ్రం,రాజు తదితరులు ఉన్నారు.



## ఆలయాల్లో కార్తీక సోమవారం శోభ...

**- భక్తులతో ఆలయాలు కిటకిట**
**- పౌర్ణమి రోజున ఆలయానికి రండి**
**- శ్రీ మహాదేవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ గుప్తా**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి, నవంబర్ 3 (ఆకాంక్ష న్యూస్): పరమ శివుడికి అత్యంత ప్రీతి ప్రాతమైన కార్తీక మాసం రెండవ సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో మారుమోగింది... అభిషేకాలు అర్చనలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. మహిళలు తెల్లవారుజాము నుంచే పుణ్య స్థానాలు ఆచరించి ఆలయానికి చేరుకున్నారు.. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు.ఆలయ ప్రధాన అర్చకులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ... ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ పెద్ద ఉపేందర్ రేణుక దంపతులు... సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి రాజేశ్వరి దంపతులు బచ్చు చిరంజీవిలు బాలేశ్వరి లగిసెట్టి లింగయ్య వరలక్ష్మి దంపతులు పోకల పారిజాతం కూరెళ్ల రిక్విత్ రాజ్ రక్షిత జనగాం వాస్తవ్యులు మంచన హరీష్ కుమార్ కవిత దంపతులు నితిన్ కుమార్... గ్రామ మహిళలు బొల్లం ఉమా, అనుష, మరాటి కవిత... తదితరులు పాల్గొన్నారు. శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ ఈ నెల ఐదో తారీఖు బుధవారం పౌర్ణమి సందర్భంగా ప్రజలు భక్తులు ఆలయానికి రావాలని కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# జాతీయ స్థాయిలో కొత్తపల్లి కీర్తి

## - మండల సురేందర్‌కు ప్రతిష్టాత్మక అవార్డు




M. : 9810278936, 9891989175
भारतीय दलित साहित्य अकादमी
BHARATIYA DALIT SAHITYA AKADEMI
B-3/9, 2nd Floor, Model Town-I, Delhi - 110009 (INDIA)
Website : www.bdsakademi.com Email : jay.sumanakshar@gmail.com
Ref. No. BDSA / NC / 25 / JF Dated 1 Nov 2025
MAHATMA JYOTIBA FULE NATIONAL FELLOWSHIP AWARD– 2025
महात्मा ज्योतिबा फुले राष्ट्रीय फेलोशिप सम्मान – 2025
Dear Sir/Madam
We have the pleasure to inform you that the Selection Committee of National Awards of Bharatiya Dalit Sahitya Akademi has selected your name for the "MAHATMA JYOTIBA FULE NATIONAL FELLOWSHIP AWARD - 2025"
You will be honoured by this Prestigious Award in the 41th National Conference of the Akademi on 12th-13th DECEMBER, 2025 at Delhi.
As per the decision of the Executive Committee of B.D.S.A., you have to send the AWARDEE DELEGATE Registration Fee Rs. 2000/- by Money Order or Bank Draft in the name of "BHARATIYA DALIT SAHITYA AKADEMI" PAYABLE AT DELHI upto..........
You can also send awardee registration fee rs 2000/- in the following bank account number : Bank Name : Canara Bank , A/c no. 2592101012292 IFSC Code: CNRB0002592, Branch : Model town- delhi 110009
As Awardee-Delegate, Akademi will provide you the Common-Accomodation and Food during the conference alongwith Delegate File, Badge and Citation.
Please send your Acceptance Letter & your Bio-Data alongwith your Latest Photograph for the 'AKADEMI'S BOOK OF RECORD'
With best wishes,
Mandala Surender
Social Activist
Kothapally (v)
Bheemadevarapally (m)
Hanumakonda- TG
Yours Sincerely
(Dr. S.P. SUMANAKSHAR)
National President

భీమదేవరపల్లి, నవంబర్ 3 (ఆకాంక్ష న్యూస్) : భారతీయ దళిత సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 12, 13 తేదీలలో న్యూ ఢిల్లీలో జరగనున్న 41వ, జాతీయ సదస్సులో తెలంగాణకు గౌరవం దక్కింది. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సామాజిక వేత్త, బీసీ ఉద్యమ నాయకుడు మండల సురేందర్ పద్మశాలికి మహాత్మా జ్యోతి బా ఫులే నేషనల్ ఫెలోషిప్ అవార్డు-2025 కు ఎంపిక చేసినట్లు అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్. సుమనాక్షర్ న్యూఢిల్లీలో ప్రకటించారు. డిసెంబర్ 12 న, న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా మండల సురేందర్ స్పందిస్తూ, నన్ను ఈ జాతీయ అవార్డు కోసం ఎంపిక చేసినందుకు భారతీయ దళిత సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, దక్షిణ రాష్ట్రాల ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జితేందర్ మనుకి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందనని, బహుజన సమాజ హక్కుల కోసం, సామాజిక అంతరాలను తొలగించే దిశగా ఉద్యమాలను మరింత బలంగా కొనసాగిస్తానని అని అన్నారు. అలాగే తన సేవలను గుర్తించి, ప్రోత్సహించిన చిప్ప వెంకటేశ్వర్లు నేతకు కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# యువతలో సేవా భావం పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలు



భీమదేవరపల్లి, నవంబర్ 3 (ఆకాంక్ష న్యూస్): మండ లంలోని కొత్తకొండ, చంటయ్య పల్లి, భీమదేవరపల్లి గ్రామాల్లో ఏకేవీఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలల ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా పాల్గొన్న డా. బిక్షవతి మాట్లాడుతూ, యువత చదువు మాత్రమే కాక, సామాజిక సేవలోనూ ముందుండాలి. ఎన్ఎస్ఎస్ యువతలో నాయకత్వ లక్షణాలు, సేవా భావం, క్రమశిక్షణను పెంపొందించే అద్భుత అవకాశాన్ని అందిస్తుందని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ భూపతి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ అంటే నేషనల్ సర్వీస్ స్కీమ్ మాత్రమే కాదు, ఇది నేషన్, సోషియల్ అండ్ సెల్ఫ్ డెవలప్మెంట్ అనే మూడు ప్రాథమిక విలువలను యువతలో బలపరుస్తుందని అన్నారు. యువతలో మొబైల్, సోషల్ మీడియా వ్యసనాన్ని తగ్గించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగం వల్ల అనేకమంది విద్యార్థులు చదువులో వెనుకబడి, వ్యక్తిత్వ పరిరక్షణ కోల్పోతున్నారు. రోజుకు కొంత సమయాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయిస్తే సమాజం ఎదుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు గుంటి ఓదెలు, శ్రీధర్ల భారతి మాట్లాడుతూ, ప్రత్యేక శిబిరం ద్వారా గ్రామాల్లో చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం, మొక్కలు నాటడం, ఆరోగ్య శిబిరాలు, శుభ్రత, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి






పరకాల, నవంబర్ 3 (ఆకాంక్ష న్యూస్): పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి శాసన సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారితో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరను పొందాలని అన్నారు. 8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఉండడం వలన రైతులు నష్టపోతున్నారని 20 శాతం తేమ ఉండే విధంగా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఎకరాకి 7 క్వింటాళు కొనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి, 12 క్వింటాలు కొనుగోలు చేసేలా రైతుకు సహకరించాలన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించేలా సహకరించాలని అధికారులను కోరారు. అంతకుముందు కనీస మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించారు.

## సంగారెడ్డి జిల్లాలో కానిస్టేబుల్ ఆత్మహత్య

సంగా రెడ్డి జిల్లా, నవంబర్ 3 (ఆకాంక్ష న్యూస్):రివాల్వర్‌తో కాల్చుకుని సూసైడ్ చేసుకున్న సందీప్.మహబూబ్‌సాగర్ చెరువుకట్టపై సందీప్ ఆత్మహత్య.ఏడాదిగా సంగారెడ్డి టౌన్ పీఎస్‌లో కానిస్టేబుల్‌గా సందీప్ విధులు.

## విషాదం.. ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి





రంగారెడ్డి జిల్లా, నవంబర్ 3 (ఆకాంక్ష న్యూస్): రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కాచెల్లెళ్లు మరణించారు. తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళ్లు నందిని (డిగ్రీ ఫస్టియర్), సాయిప్రియ (డిగ్రీ థర్డ్ ఇయర్), తనూష (ఎంబీఏ) హైదరాబాద్లో చదువుతున్నారు. ఇటీవల బంధువుల పెళ్లి ఉండటంతో సొంతూరుకు వచ్చారు. ఈ తెల్లవారుజామున తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా బస్సు ప్రమాదం జరిగి చనిపోయారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల , నవంబర్ 3 (ఆకాంక్ష న్యూస్): గీసుగొండ మండలం నంద నాయక్ తండ మరియు దశ్రు తండా గ్రామపంచాయతీ పరిధిలోని సింగ్య తండ గ్రామాల్లో గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు మరియు విద్యుత్ లైన్ లను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విద్యుత్ సౌకర్యం కీలకమని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు.మండల కేంద్రలో 2012 ఇండ్లకు,9 ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ సరఫరా అందనుందని తెలిపారు.

## టిబి వ్యాధిగ్రస్తులకు పోషణ కిట్ల పంపిణీ




హన్మకొండ, నవంబర్ 3 (ఆకాంక్ష న్యూస్): టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం లో మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ వారి సహకారంతో 40 నిక్షయ్ పోషణ కిట్లను టీబీ పేషెంట్లకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అప్పయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడే వారు సమయానుకూలం గా మందులను వేసుకోవాలని చక్కటి పోషక విలువలతో కూడినటువంటి ఆహారం తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి నుండి త్వరగా కోలుకుంటారని, సమాజంలో బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఒక టీబి పేషెంట్ల ను ఆరు నెలల కాలం దత్తత తీసుకొనివారికి మానసిక ధైర్యాన్ని, పోషనార్థం సహకారం ఇచ్చినట్లయితే వారు త్వరగా కోలుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ హిమబిందు,మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి,మనుస్ హెల్పింగ్ హ్యాండ్ ఫర్ ఆర్ఫన్ చిల్డ్రన్ సంస్థ మహేష్, జిల్లా టిబి కోఆర్డినేటర్ నగేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

